


# తస్మాత్ జాగ్రత్త!

గోగుల రవీంద్రనాథ్

తిరుపతి రైల్వే పోలీస్ స్టేషన్. సమయం రాత్రి పదకొండు గంటలు. ఆవరణంతా గోలగోలగా ఉంది. దాదాపు ఇరవై కుటుంబాలు వరండాలో మోహరించి ఉన్నారు. ఆకలికి తట్టుకోలేక పెద్దలు నీరసించిపోతే పిల్లలు ఏడుపు లంకించుకున్నారు.



ఎండాకాలం కావడం మూలాన చల్లారని వేడి, వాతావరణాన్ని చికాకుపరుస్తోంది. డ్యూటీలో ఉన్న స్టేషన్ రైటర్‌ని తమ ప్రశ్నలతో వేధించుకు తింటున్నారు కొంతమంది.

తిక్కరేగిన రైటరు "సైలెన్స్" అని గట్టిగా గద్దించాడు. అయినా సహనం నశించిన ప్రయాణీకులు అతన్ని తినేసేటట్లు చూసి తమ సహజ ధోరణిలో ఇంగ్లీషు, హిందీ తదితర భాషలలో మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో ఎస్సైగారి రాకతో వాతావరణమంతా నిశ్శబ్దం ఆవరించుకుంది. కొంతమందయితే ఆయనగార్ని తమకు వరాలందించే భగవంతుడ్ని చూసినట్లు భక్తి ప్రవత్తులతో నమస్కరించారు. ఎస్సైగారు ఠీవిగా, దర్జాగా తమ సీట్లో ఆహూతులయ్యారు.

వినయంగా వచ్చి నిల్చున్న రైటర్‌కేసి చూసి

"ఏమయింది?" అని ప్రశ్నించాడు.

రైటరు ప్రయాణీకులున్న వరండాకేసి నడువబోయాడు.

"ముందు మీరు చెప్పండి ఏం జరిగిందో?" అన్న మాటతో ఆగిపోయిన రైటరు,

"సార్ వీళ్ళంతా కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఏ.సి. ప్యాసింజర్స్. మత్తుమందు కలిపిన తినుబండారాలతో ఎవరో వీర్ని దోచుకున్నారు."

ఎస్సైగారి భ్రుకుటి ముడిపడింది ఆ మాటలతో. ఇంతలో స్టేషను గదిలో ఓ మూల విచారంగా కూర్చున్న వ్యక్తి మీద పడింది ఆయన దృష్టి.

"ఆయనెవరు?"

"ఏ.సి.కోచ్ కండక్టరుగారట"

ఎస్సైగారి పిలుపుతో సదరు కండక్టరుగారు వచ్చి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నారు.

"చెప్పండి మీరెందుకొచ్చారు? ప్యాసింజర్ల తరపున కంప్లైంట్‌నివ్వడానికేనా?"

"నా క్యాష్ బ్యాగ్, ఇ.ఎఫ్.టి. అంటే ఎక్సెస్ ఫేర్ టికెట్ రిసిప్ట్ బుక్, దుస్తులు.. అన్నీ పోయాయి సార్"

"అంటే మిమ్మల్నిగూడా"

"అవును సార్! ఆ దొంగలు నన్నూ వదిలిపెట్టలేదు సార్"

విషయం అర్థమయింది ఎస్సైగారికి. రైటర్ వైపు తిరిగి "ఒకరిద్దరు ప్యాసింజర్స్‌ని, విషయం చెప్పగలిగేవాళ్ళని లోనికి పంపించండి" అన్నాడు.

కాస్సేపట్లో రైటరుగారి పిలుపుతో నలుగురు ప్రయాణీకులు లోపలికొచ్చి వినయంగా నిల్చున్నారు.

"అసలేం జరిగింది? ఒక్కొక్కరే మాట్లాడండి"

ఒక పెద్దాయన గొంతు సవరించుకున్నాడు.

"మాది కాకినాడ. అమ్మాయిని ఈ మధ్యనే విజయవాడలో ఇచ్చాం. అమ్మాయిని, అల్లుడ్ని తీసుకుని విజయవాడ నుండి తిరుపతికి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఏ.సి. ఛైర్ కార్లో సీట్లు బుక్ చేసుకుని బయలుదేరాం" అంటూ జరిగింది వివరించసాగాడు.

నెల్లూరు స్టేషన్లో ఒక యువజంట రైలెక్కింది. తిరుపతికి టిక్కెట్లు కావాలని అడిగారు. కోచ్ ఖాళీగా ఉండడంతో కండక్టరు వాళ్ళని ఎక్కించుకున్నాడు. జంటని సాగనంపడానికి దాదాపు పదిమంది వచ్చారు. బండి బయలుదేరగానే ఏ.సి.కి జనరల్‌కి మధ్య డిఫరెన్స్‌ని కలెక్ట్ చేసి రశీదిచ్చారు కండక్టరు. కండక్టరు వెళ్ళిపోగానే ఆ యువజంట ప్రక్కనే ఉన్న పెద్దాయనతో మాటలు కలిపారు.

ఏ.సి. కోచ్ కావడంతో కంపార్టుమెంటు మొత్తానికి వాళ్ళ మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. వాళ్ళది ప్రేమ వివాహం. అబ్బాయి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. అమ్మాయి కూడా ఇంజనీరింగ్ చేసింది. కులాలు వేరయినా ఇరువురి పెద్దలు అంగీకరించి వాళ్ళకి వివాహం జరిపించారు. వాళ్ళ హనీమూన్‌ను తిరుపతి వెంకన్న సాక్షిగా తిరుమలలో జరుపుకోవడానికి మరియు దైవదర్శనానికి తిరుమలకు బయలుదేరారు. వారం రోజుల్లోనే అమెరికాకి ప్రయాణం. అన్నీ సవ్యంగా జరిగిపోతున్నందుకెంతో ఆనందిస్తున్నదా యువజంట. ఇతరుల విషయాలు తెలుసుకోవాలన్న "జనరల్ మెంటాలిటీ"తో కంపార్టుమెంటు మొత్తం వారి సంభాషణను ఆలకిస్తోంది.

ఇంతలో గూడూరు స్టేషన్లో రైలాగింది. రకరకాల తినుబండారాలు అమ్మేవాళ్ళ హడావిడి కంపార్టుమెంటు నిండా.

ఇంతలో జంటలోని యువకుడు ఐస్‌క్రీములమ్మే అబ్బాయిని పిలిచి రెండు కొని యువతికొకటిచ్చాడు. ఆమె మరోటి తీసి తమ ప్రక్కనున్న తాతగారికి ఇచ్చింది. ఆయన మొహమాటంతో తిరస్కరించారు.

"తాతగారూ! మా ఆనందంకోసం తీసుకోండి. మా పెళ్ళి పార్టీ అనుకోండి." రిక్వెస్టు

## కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**

**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఏటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటి పేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో వారానికి ఒక ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**
**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది. మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

– ఎడిటర్

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా'** అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి.

ేసిందా యువతి. ఆ పెద్దాయన తనకిచ్చిన స్‌క్రీమ్‌ని ప్రక్కనే ఉన్న తన మనుమడి ందించాడు. యువతి మరోటి తీసి తాతగారికి చ్చింది.

తన భార్యతో కాసేపు గుసగుసలాడిన యువకుడు ఆమెతో కలిసి పైకి లేచి ఒక చిన్న నౌన్సుమెంటిచ్చాడు.

"డియర్ ఫ్రెండ్స్! మేము నిన్ననే ఒకట య్యాం. హనీమూన్‌కు వెళ్తున్నాం. త్వరలో ఇండియా వదలి వెళ్తున్నాం. ప్రస్తుతం మీరే కు అన్నీను. అందుకని మేమిచ్చే ఈ చిన్న పార్టీని కాదనకుండా స్వీకరించి మమ్మల్ని శీర్వదించండి" అంటూ ఐస్‌క్రీం అమ్మే అబ్బా యిని పిల్చి కోచ్‌లో అందరికీ ఐస్‌క్రీం ఇవ్వ ని పురమాయించాడు. ప్రయాణీకులందరూ చప్పట్లు రూపంలో వాళ్ళని అభినందించి స్‌క్రీంలు అందుకున్నారు, కండక్టరుతో సహా.

అంతవరకే వాళ్ళకు తెల్సింది. తిరుపతిలో రైల్వే పోలీసులు నీళ్ళు చల్లితే తెలివిలోకి వచ్చే వరకూ అందరూ మత్తులోనే ఉండిపోయారు. తర్వాతే తెలిసింది వాళ్ళకు వంటిమీది నగలు, జేబుల్లోని డబ్బుతోసహా మొత్తం నిలువు దోపిడీకి గురయ్యామని.

అంతా విన్న ఎస్సై దీర్ఘంగా నిట్టూర్చాడు.

"సార్ నా డబ్బు, యూనిఫాం పోతే పోయింది. ఇ.ఎఫ్.టి. గనుక పోతే నా ఉద్యో గానికే ప్రమాదం. దయచేసి ఎలాగయినా నా బ్యాగ్ ట్రేస్ చేయండి" కండక్టరు అడిగాడు దీనంగా.

"మాస్టరుగారూ! ట్రావెలింగ్‌లో ఎంతో అనుభవమున్న మీరు.. మీ కంపార్టుమెంటు లోని ప్రయాణీకుల భద్రత తీసుకోవలసిన మీరే ఎలా ప్రలోభానికి గురయ్యారండీ?"

"వాళ్ళని చూస్తే మోసగాళ్ళలా కనిపించ లేదండీ! పైగా వెండరు ద్వారా ఇచ్చారు కదాని..."

"మీ ఉద్దేశ్యంలో మోసగాళ్ళంతా సినిమా ల్లోనూ, కార్టూన్లలోనూ చూపించే విధంగా గళ్ళ లుంగీ, బుర్రమీసాలతోనూ ఉంటారా? ఐస్ క్రీమ్‌లమ్మేవాడు, వాళ్ళకి సెండాఫిచ్చిన వాళ్ళూ, వాళ్ళంతా ఒక ముఠాలోని సభ్యులయి ఉం టారు. ఇటీజ్ ఎ ప్రీ ప్లాన్డ్ సక్సెస్‌ఫుల్ దొకాయిటీ..."

## అభిషేక్‌కి 'ఐ లవ్ యూ' చెప్పిన భూమిక!

**అ**మితాబ్ బచ్చన్ కొడుకు అభిషేక్‌బచ్చన్‌కి భూమిక 'ఐ లవ్ యూ' చెప్పిందోచ్! ఈ డైలాగ్ చెప్పింది సినిమాలోనే అయినా ఈ డైలాగ్ వినగానే సెట్లో వున్న ప్రముఖులంతా ఆశ్చర్యంగా ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. ఇప్పటికే బాలీవుడ్‌లో మూడు సినిమాల్లో బుక్కయిన భూమిక, అభిషేక్ బచ్చన్‌లు గురించి ఇప్పుడిప్పుడే ఊహాగానాలు రేగుతుండడం, ఆ డైలాగ్ చెప్పేటప్పుడు, భూమిక తన్మయత్వంతో చెప్పడం చూసి ఆ డైలాగ్‌కి అంత ప్రాముఖ్యతనిచ్చారట ఆ ప్రముఖులు.



కండక్టరు మాట్లాడలేదు.

ప్యాసింజర్లునుద్దేశించి,

"పేపర్లలో ప్రతిరోజూ ఇలాంటి దోపిడీల గురించీ ముఖ్యంగా రైళ్ళలోనూ, బస్సుల్లోనూ జరుగుతున్న విషయాలు చదువుతూనే ఉంటారు. పైగా బోగీల్లోనూ, వెయిటింగ్ రూములలోనూ ప్రయాణీకులకు అందు బాటులో నోటీసులు తయారుచేసి రాయించాం గదా! అపరిచితులు అందించే తినుబండా రాలను గానీ, పానీయాలనుగానీ స్వీకరించ వద్దని, వాటిలో మత్తుమందు కలిపి దోపిడీచేసే అవకాశం ఉందనీను?"

ప్రయాణీకులెవరూ మాట్లాడలేదు.

"జాగ్రత్తనేది మోసపోకముందే ఉండాలి. చూడండి చిన్న అజాగ్రత్త, ప్రలోభం కంపార్టు మెంటు మొత్తాన్ని ఎలాంటి పరిస్థితికి నెట్టిందో. ఇంకానయం ప్రయాణీకుల సంఖ్య తక్కువగా ఉండబట్టి సరిపోయింది. లేకుంటే నష్టం భారీ ఎత్తులో ఉండేది."

పిల్లాపాపల ఏడుపులతో, ఉక్కపోతతో, ఆకలితో అలమటించిపోతున్న ప్రయాణీకులకు ఎస్సైగారి ఉపన్యాసం పుండుమీద కారం చల్లినట్లయింది.

ఇంతలో ఒక కానిస్టేబుల్ ఒక క్యాన్‌నిండా వేడి వేడి టీ తీసుకువచ్చి అక్కడున్నవారందరికీ పంపిణీ చేశాడు. టీ తాగడం పూర్తయ్యాక ఓ కానిస్టేబుల్‌ని పిలిచి అందరికీ తెల్లకాగితాలు అందించమని పురమాయించారు ఎస్సైగారు కంప్లెయింట్ రాసివ్వడానికి.

"సార్! మూడు రోజుల్లో నా విదేశీ ప్రయాణం. నా వీసా, పాస్‌పోర్టు, డబ్బు" ఒక యువకుడి ఆవేదన,

"అమ్మాయి వివాహం చేసి అల్లుడితోసహా కుటుంబం మొత్తం బయలుదేరాం. అందరివీ కలిసి తొంభై కాసులు పోయింది, చేతిలో

(తరువాయి 58వ పేజీలో)



## తెలుసుకోండి!

✱ 2003 నవంబరు నాటికి పారిశ్రామిక ఉత్పత్తి 7.4 శాతం పెరిగింది. ఇదే ఉత్పత్తి 2002లో 4.1 శాతం మాత్రమే.

✱ గతనాల్గు సంవత్సరాలలో ఎనిమిది కోట్ల 'బోదకాలు' వ్యాధిగ్రస్తులను ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశీలించి, రోగ నివారణ చేసింది. ఇంతవరకూ ప్రపంచంలో ఇంత త్వరగా వైద్య సహకారం అందించడం ఇదే మొదటిసారి అంటున్నారు.

✱ తోషిబా కార్పొరేషన్ వారు, 0.85 అంగుళాలు మాత్రమే వుండే, ప్రపంచంలోనే అతిచిన్న హార్డ్‌డిస్క్‌ను ఉత్పత్తి చేశారు.

✱ అమెరికాలో పెంపుడు జంతువుల సంఖ్య 377.8 మిలియన్లట. అంటే వీటి సంఖ్య జనాభాకన్నా 79 మిలియన్లు ఎక్కువ. వీటి తిండికోసం ఏటా 1700 కోట్లు ఖర్చు చేస్తారు.

✱ ప్రపంచంలో ఏటా పొగత్రాగడం వలన 4.5 మిలియన్ల ప్రజలు చనిపో తుండగా వీరిలో పదిలక్షల మంది భారతీయులే.

✱ అమెరికాలో ఏటా ఐస్‌క్రీముల కోసం ప్రజలు 1100 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. యూరోప్‌లో 10500 కోట్ల రూపాయలు ఆల్కాహాలు కోసం ఖర్చు చేస్తారు. ✧

## తస్మాత్ జాగ్రత్త!

*(55వ పేజీ తరువాయి)*

చిల్లిగవ్వ లేదు." ఓకుటుంబ యజమాని ఆక్రోశం.

తెల్లకాగితాలు అందిస్తున్న కానిస్టేబుల్‌ని పరీక్షగా గమనించిన ఓ పన్నెండేళ్ళమ్మాయి తన తల్లితో చిన్నగా అంది

"అమ్మా! అదుగో ఐస్‌క్రీం అంకుల్" తల్లి కూడా కొంత గమనించి భర్తతో గుసగుస లాడింది. ఆయన తన ప్రక్కనున్నవారితో .. వారు ఆ ప్రక్కవారితో.. అలా ప్రయాణీకులంతా ఆ కానిస్టేబుల్‌ని నిశితంగా పరీక్షించడం గమనించి అతను వెనుక రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. స్టేషను మొత్తం గుసగుసలతో నిండిపోయింది. అది చూసి ఎస్సై గారడిగారు సంగతేంటని.

ఓ పెద్దాయన కళ్ళజోడు సవరించుకుని, ధైర్యం చేసి,

"విచిత్రమేమిటంటే మాకు కాగితాలిచ్చి లోపలికి వెళ్ళిన మీ కానిస్టేబులు అచ్చు మాకు ఐస్‌క్రీం తినిపించిన వ్యక్తిలాగే ఉన్నాడు.."

"వ్వాట్? మా డిపార్టుమెంటునే అనుమాని స్తున్నారా" గద్దించి అడిగారు ఎస్సైగారు భ్రుకుటి ముడిచి.

"ఎంతమాట! అలా ఉన్నాడన్నానుగానీ, మీ కానిస్టేబులే అతనని అనలేదుగా?" తెలివిగా మాట్లాడాడాయన.

"అదేమిటండీ అలాగంటారు? ఖచ్చితంగా అతనే ఇతను" అతని భార్య రాగం తీసింది.

"నువ్వూరుకోవే" అని భార్యను గద్దించిన పెద్దాయన, అసలే పోలీసోళ్ళతో వ్యవహారం.. జాగ్రత్తగా మాట్లాడాలి.." అన్నాడు గుసగుసగా.

ఎస్సైగారు కోప్పడిపోయారు వాళ్ళ మాటలతో.

"ఇప్పుడే మీ అనుమానాన్ని పటాపంచలు చేస్తాను" అని "పరిమళా" అంటూ కేకేశారు.

"ఎస్సార్" అంటూ వచ్చి సెల్యూట్ చేసిందో లేడీ కానిస్టేబుల్.

ఈసారి ఆమెను చూసిన జనం మరింత ఉలిక్కిపడ్డారు.

"రాజుని వీళ్ళకు చూపించు" అన్నాడు ఎస్సై.

"రండి.." అంటూ లోనికి దారితీసిందామె. ఆమె వెళ్ళినవైపే చూస్తూ నిల్చుండిపోయారు వాళ్ళు.

"లోనికి వెళ్ళమంటే కదలరేం?"

"కలో, మాయో అర్థం కావడం లేదు. ఇప్పుడు వచ్చి వెళ్ళిన పరిమళగారు కూడా ఆ జంటలోని అమ్మాయే" అన్నారు.

"ఇంకా నయం వీళ్ళే దొంగలు. వీళ్ళ రింగ్ లీడర్ నేను.. ఈ పోలీస్ స్టేషనే దొంగల డెన్ అన్నారు కాదు..."

"వేళాకోళం కాదుసార్! యూనిఫాంలో చూసి గుర్తు పట్టడం కొంత ఆలస్య మయిందిగానీ ఖచ్చితంగా వాళ్ళే వీళ్ళు" అన్నారు ముక్త కంఠంతో.

"అయితే ఇక ఆలస్యమెందుకు? మీరందరూ వెళ్ళి ఆ దొంగల్ని పట్టుకురండి. పోలీసులయినా వాళ్ళకి బేడీలు వేసి జైలుకి పంపుతాను" అన్నాడు ఎస్సై. వెంటనే ఒక్క పరుగులో అందరూ గదిలోకి వెళ్ళారు. లోపల వాళ్ళిద్దరూ కనిపించలేదుగానీ గది నిండా సామాన్లంతా చిందరవందరగా పడేసి ఉన్నాయి. ఆ వస్తువులంతా తాము రైల్లో పోగొట్టుకున్నవేనని గమనించడానికి ఎక్కువ సమయం పట్టలేదు వారికి.

"స్సార్" ఆశ్చర్యం, ఆనందాలతో కూడిన పొలికేక వారి నోటి నుంచి. పరుగున ఎస్సైగారిదగ్గరకొచ్చి,

"మేం పోగొట్టుకున్న సామానంతా ఆ గదిలో ఉంది."

"మరింకేం? వెళ్ళి ఎవరి సామాను వాళ్ళు తెచ్చేసుకోండి" ఎస్సైగారి మాటలతో మళ్ళీ గదిలో దూరి సామాన్లతో బయటికొచ్చారు.

"సామాన్లన్నీ సరిపోయాయా?"

"అవున'న్నట్లు తలలూపారందరూ.

"మరింకేం? వెళ్ళి రండి" అన్నాడు ఎస్సై తల పట్టుకుంటూ.



"సార్! డబ్బు, నగలు.."

"ఓహ్! అదొకటి మిగిలిపోయింది కదూ!" అని "పరిమళా" అంటూ కేకేశాడు.

ఒక పెద్ద బుట్ట నిండా జిగేలుమనే నగలతో, డబ్బు, పర్సులు, పాస్‌పోర్టు వగయిరా సామాన్లతో పరిమళ నవ్వుతూ వచ్చి టేబిల్ మీదుంచింది.

బుట్టమీదకెగబడుతున్న వారిని వారించి

"ఎవరి డబ్బు, దస్కం, నగలు వారు మాత్రమే నిజాయితీగా తీసుకోండి" అన్నాడు ఎస్సై.

కాస్సేపట్లోనే బుట్టలోని విలువైన వస్తువులు ఖాళీ అయిపోయాయి. అందరి కళ్ళలో ఆనందం చిప్పిల్లుతోంది.

"ఎవరి వస్తువులు వారికి ముట్టినట్లేనా?"

"పూచిక పుల్లతోసహా అన్నీ ముట్టాయి సార్"

"మీకిచ్చిన కాగితాలలో అదే విషయం రాసి, సంతకం పెట్టండి అడ్రసులతో సహా..."

అందరూ అలాగే చేసి నిల్చున్నారు ఎదురుగా.

"కండక్టరుగారూ! ఇదిగోండి మీ బ్యాగు. డబ్బు, రశీదు పుస్తకం సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోండి" అంటూ సొరుగులోంచి తీసి అందించాడు.

"చాలా చాలా థాంక్స్ సార్! నా ఉద్యోగం కాపాడారు"

"మంచిది.. అందరూ వెళ్ళి రండి" అన్నారు ఎస్సై. ఎవ్వరూ అంగుళం కదల్లేదు అక్కడ్నించి. ప్రశ్నార్థకంగా ఎస్సైగారి వైపు చూస్తున్నారు.

ప్రయాణీకుల మనోభావానికి ఎస్సై ప్రతిస్పందించాడు.

"మీరడగదల్చుకున్న ప్రశ్నలు నాకు తెలుసు. మీరూహించినది నిజమే. యువజంట మా రాజు, పరిమళలే. మా స్టాఫ్. ఈ మధ్య రైళ్ళలో దేశంలో ఎక్కడో ఒక చోట దాదాపు ప్రతిరోజూ మత్తు కలిపిన తినుబండారాలతో, పానీయాలతో ప్రయాణీకులను దోచుకుంటున్న విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది మా డిపార్టుమెంటు. ఎన్ని ముఠాల్ని పట్టుకున్నా దోపిడీ సులభంగా జరిగిపోతుండడంతో మా వంతు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. నోటీసుల ద్వారా ప్రయాణీకులలో చైతన్యం తీసుకు రావడానికి మా వంతు కృషి జరుపుతూనే ఉన్నా, అక్కడక్కడా ఇలాంటి అఫెన్సులు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి వాటిని నిలువరించాలంటే ముందు మీలో మార్పు రావాలి. దొంగలకు అవకాశమివ్వకుండా మీరు జాగ్రత్తగా ఉండాలి. ఈ మధ్యనే మా ఐ.జి. గారితో జరిగిన కాన్ఫరెన్సులో ప్రయాణీకులేమాత్రం చైతన్యవంతమయ్యారో తెలుసుకోడానికి అక్కడక్కడా "మాక్ డెకాయిటీ"లు నిర్వహించాలని నిశ్చయించాం.

"మాక్ డెకాయిటీ అంటే?"

"ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావడం కోసం, వాళ్ళ ప్రతిస్పందన ఎలా ఉంటుందో తెలుసుకోవడం కోసం మామూలుగా జరుగుతున్న అఫెన్సును ప్రయాణీకుల మీద ప్రయోగాత్మకంగా పరీక్షించి చూడడం. కాకపోతే ఇక్కడ అఫెండర్ల బదులుమా డిపార్టుమెంటువాళ్ళు వాళ్ళ పాత్ర పోషిస్తారు. ఆ విధంగా నమ్మకమయిన వ్యక్తులతో యువజంట, ఐస్‌క్రీం వ్యక్తి' పాత్రలు పోషింపజేశాం. నిజానికి ఈ పద్ధతి రక్షణ, విమాన, రైల్వే తదితర రంగాలలో ప్రయోగిస్తూనే ఉన్నారు. ఉన్నతాధికార్ల ఆదేశం ప్రకారం ఈ రోజు ఇక్కడ నిర్వహించాం. అతి తక్కువ మోతాదులో మత్తు కలిపినా మీరంతా బుట్టలో పడ్డారు.

చెప్పడం ఆపి దీర్ఘంగా నిట్టూర్చారు ఎస్సైగారు.

"తాత్కాలికంగా మీకు ఆందోళన, ఇబ్బంది కలిగించినందుకు క్షమించాలి. మా ప్రయోగంలో తెలీకుండానే మీరు సహకరించినందుకు మేమెంతో రుణపడి ఉంటాం. అయితే ఒక్క విషయం ఆలోచించండి. ఇదే అఫెన్స్ గనుక నిజంగా జరిగుంటే మీరెంత తీవ్రంగా నష్టపోయేవారో..."

"మై గాడ్! ఊహిస్తేనే భయంకరంగా ఉంది.." వీసా పోగొట్టుకున్నాననుకున్న వ్యక్తి అన్నాడు.

అక్కడ మూగిన ప్రయాణీకులందరూ ఎస్సైగార్కి నమస్కారంతో కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

"మీ అనుభవాన్నొక గుణపాఠంగా తీసుకుని మీరు ఎరిగున్న అందరికీ ప్రయాణాల్లో అప్రమత్తంగా ఎలా ఉండాలో తెలియజేయండి. అదే మీరు మాకందించే నిజమైన కృతజ్ఞత."

ఎస్సైగారి మాటలకు పిల్లా పెద్దా ఆనందంతో చప్పట్లు కొట్టి అభినందించారు. ❋



**రాశి పెళ్ళి!**

ప్రముఖ నటి రాశికి పెళ్ళయిందట! హైద్రాబాద్‌లోని ఆమె ఇంట్లోనే రహస్యంగా పెళ్ళి జరిగిందని టాలీవుడ్ బోగట్టా! ఓ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ వరుడని కూడా తమిళ పత్రికలు ప్రచురించాయి. పెళ్ళికి అత్యంత సన్నిహితులు తప్ప వేరెవ్వరినీ పిలవలేదని తెలుస్తోంది.

